# మానవ హక్కుల ఉల్లంఘన నేరం

- అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయొద్దు
- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 8 : మానవ హక్కుల ఉల్లంఘన నేరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి సన్‌వాలీ హైస్కూల్లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి జయరాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన చేయడం నేరమన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రవేశ పెట్టిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10 యావత్తు మానవాళి శ్రేయస్సుకు ఉపయోగకరమన్నారు. అపరిత వ్య క్తులతో స్నేహం చేయరాదన్నారు. చిన్న పిల్లలను ఎత్తుకుపోయే హ్యూమన్ ట్రాఫికింగ్ మాఫియాకు బలికావద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని, ఎవరికి ఆపద వచ్చినా జిల్లా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, న్యాయవాధి కాళిదాసు, పాఠశాల డైరెక్టర్లు సతీశ్, సురేశ్, అకాడమిక్ ఇన్‌చార్జి అంజిరెడ్డి పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్ : మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి



గోవిందరావుపేట : మాట్లాడుతున్న జడ్జి మాధవి

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : ప్రతి ఒక్కరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, సమానత్వం హక్కుల విషయంలో అందరూ సమానంగా జీవించే హక్కు ఉందని ములుగు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ మాధవి సూచించారు. మండలంలోని చల్వాయి మోడల్ పాఠశాలలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవంలో భాగంగా న్యా య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాధవి హాజరై మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణ, హక్కుల అనాచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా ఏటా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, న్యాయ సేవాధికార సంస్థ చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేందర్, ములుగు లీగల్ ఆఫీసర్ సంజీవ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండీ నిజామొద్దీన్‌తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆలయ పాలక మండలి

## 11న నాగలింగేశ్వర స్వామి కల్యాణం

గణపురం, డిసెంబర్ 8 : కార్తీక మాస చివరి సోమవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డిగుడి ఆలయంలో ఈ నెల 11న శ్రీ నాగలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందని, కల్యాణ దాతలు మోటపోతుల సరితారవీందర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కల్యాణ మహోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కల్యాణ దాతలు మాట్లాడుతూ కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డిగుడి ఆలయ పాలక మండలి పాల్గొన్నారు.

## నేటి నుంచి అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 8 : అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో–ఆర్డినేటర్ గౌరీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఫస్టియర్ విద్యార్థులకు ఈ నెల 9 నుంచి 12, సెకండియర్ విద్యార్థులకు 16 నుంచి 21, థర్డియర్ విద్యార్థులకు 9 నుంచి 14వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యార్థులకు ఆమె సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కృష్ణకాలనీ, డిసెంబర్ 8 : భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు భూపాలపల్లి మున్సిపల్ విద్యుత్ శాఖ ఏఈ కే విశ్వాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని జంగేడు 33–11కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా నేడు మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ విశ్వాస్ రెడ్డి కోరారు.

## పోలీసులు వాహనాల తనిఖీలు



మాట్లాడుతున్న ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్

మహదేవపూర్, డిసెంబర్ 8 : మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు కాకుండా ఎస్సై భవానీ సేన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బొమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు చేశారు. ప్రధాన రహదారి గుండా వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ధనుంజయ్, కిషన్, విక్రాంత్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను పెంచాలి

మహదేవపూర్, డిసెంబర్ 8 : ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను పెంచాలని అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ మండల కో ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించారు. అడ్మిషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 11వ తేదీ వరకు అడ్మిషన్లు పొందే అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ మాదాల శంకర్ రావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయవంతం చేయాలి

కృష్ణకాలనీ, డిసెంబర్ 8 : నేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) జాతీయ చైర్మన్ సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బీ రమేశ్ గౌడ్ ఆదేశాల మేరకు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఈ నెల 10న ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే నిర్వహించనున్నట్లు ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్ హెచ్‌ఆర్‌సీ జిల్లా కార్యవర్గంతో పాటు, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కుల, మత, భాష, ప్రాంతాలు అనే బేధాలు లేకుండా స్వేచ్ఛ, సోదరాభావం, మానవత్వమే ధ్యేయంగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి నిరంతరం పేదల ప్రజలకు న్యాయం జరిగేలా ఎన్‌హెచ్‌ఆర్‌సీ పోరాటం చేస్తుదన్నారు.

# వైద్య సిబ్బంది నాణ్యత ప్రమాణాలు పాటించాలి

టేకుమట్ల, డిసెంబర్ 8: వైద్య సిబ్బంది నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డిస్ట్రిక్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ టీమ్ జిల్లా మేనేజర్ బాను, చిరంజీవి సూచించారు. మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు నిర్వహించిన ఆవగాహన సదస్సుకు వారు హాజరై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. పలు సలహాలు సూచనలు ఇచ్చారు. పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలను అప్రమత్తం చేయడంలో వైద్య సిబ్బంది ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ డిస్టిక్ కో ఆర్డినేటర్ బాష్యానాయక్, మధుబాబు, వైద్య సిబ్బంది ప్రియాంక, ఫాతిమా, మధురిమ, విద్యాసాగర్, బుచ్చబాబు, కృష్ణారెడ్డి, సతీశ్, చిత్ర పాల్గొన్నారు.



ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ బాను

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మహాముత్తారం : నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న సిబ్బంది

మహదేవపూర్, డిసెంబర్ 8 : మండల పరిధిలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. మురుగు నీటితో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. గోళాల్లో, డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని వైద్య సిబ్బంది పారబోశారు. దోమల నివారణ చర్యలపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంటి ఆవరణలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎఫడమిక్ టీం సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఒడితల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డ్రైడే..**

చిట్యాల : మండలంలోని గ్రామాల్లో ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ముమ్మరంగా డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం వైద్యాధికారిణి ఆదేశాను సారం పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో జ్వర పీడితులను గుర్తించడంతో పాటు, డ్రైడే ముమ్మరం చేపట్టారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఆశ కార్యకర్తలు మానస, లక్ష్మి, కమల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**మహాముత్తారంలో..**

మహాముత్తారం: మండలంలోని మహాముత్తారం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటా తిరుగుతూ టైర్లు తదితర వాటిల్లో నిల్వ ఉన్న నీటిని పడబోయించారు. అనంతరం దోమలతో వచ్చే వ్యాధులను గ్రామస్తులకు వివరించారు.



మహదేవపూర్ : నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న వైద్య సిబ్బంది

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన..

మల్హర్, డిసెంబర్ 8 : తాడిచెర్ల తెలంగాణ కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో మండలంలోని తాడిచెర్లలో ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకు మేనేజర్ వెంకటరాజు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు అందజేస్తున్న 5 సేవ బీమాలు, సామాజిక భద్రత పథకాలు, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనపై ఎంవీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాతా బృందం మాటలు, పాటలు, మ్యాజిక్ షో ద్వారా గ్రామస్తులకు వివరించారు. అదేవిధంగా నగదు రహిత లావాదేవీలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత పాటించాలి

కాటారం, డిసెంబర్ 8 : తుఫాను ప్రభావంతో మూడు రోజులుగా వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతాయనీ, ప్రజలు ముందు జాగ్రత్తగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాటారం పీహెచ్‌సీ మౌనిక తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. మండలకేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇండ్లలో కూలర్లు, ఆరుబయట ఉన్న ఇతర సామగ్రిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చలి ప్రభావంతో పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## 10న పోటీ పరీక్ష..

కృష్ణకాలనీ, డిసెంబర్ 8 : టైపిస్టు, కాపీయిస్ట్ పోస్టుల భర్తీకి ఈ నెల 10న పోటీ పరీక్ష నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పీ, నారాయణబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హైకోర్టు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అందులో సూచించిన విధంగా పరీక్షకు హాజరుకావాలన్నారు.